RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

దిన పత్రిక

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 257

మంగళవారం, సెప్టెంబర్ 01, 2026 , పేజీలు - 4 వెల : 2/-

నువ్వు పక్కనున్నప్పుడు
ఇచ్చే విలువ కంటే..
నువ్వు లేనప్పుడు
నీకు ఇచ్చే విలువే అవతలి వాళ్ల
మనసులో నీ స్థానం ఏంటో
తెలియజేస్తుంది

# కేసీఆర్ రాజీనామా చేయాలి..

## ఆందోళనలకు పిలుపునిచ్చిన సీఎం

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఘాటైన వ్యాఖ్యలతో తీవ్ర విమర్శలు చేశారు. కేసీఆర్‌కు.. నాకు పోలిక ఏంటి? అంటూ సీఎం ఫైర్ అయ్యారు. కేసీఆర్ సీఎం అయితే ఆయన కుటుంబ సభ్యులకు, బంధువులకు పదవులు కట్టబెట్టారని విమర్శించారు. తాను సీఎం అయ్యాక ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పదవులు ఇచ్చామని చెప్పుకొచ్చారు. దేశంలోనే ప్రధాన ప్రతిపక్ష నేత వైఫల్యం చెందిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని వ్యాఖ్యానించారు. 'పదేళ్లలో మీరు ఏం చేశారో.. రెండున్నరేళ్లలో మేం ఏం చేశామో అసెంబ్లీకి చర్చకు సిద్ధం' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం ముసారాంబాగ్ హైలెవెల్ బ్రిడ్జిని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలపై తీవ్ర విమర్శలు



చేశారు.ప్రణాళికాబద్ధంగా హైదరాబాద్ అభివృద్ధి..హైదరాబాద్ అతివేగంగా విస్తరిస్తోందని.. ఈ మహానగరాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ విశ్వనగరంగా మారిందని.. ప్రపంచంతో హైదరాబాద్ పోటీ పడుతోందన్నారు సీఎం. వివిధ రంగాలకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందన్నారు. మౌలిక వసతుల విస్తరణ కూడా అవసరం అని పేర్కొన్న సీఎం.. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల విస్తరణ జరగడం లేదన్నారు. భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్‌ను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని సీఎం చెప్పారు. అభివృద్ధి కోసం తెలంగాణను 3 భాగాలుగా విభజించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ పక్కన నివసించేవారి పరిస్థితి అత్యంత దయనీయం అని.. మూసీకి వరదలు వస్తే ప్రజలు ఎంతో నష్టపోతున్నారని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ముసారాంబాగ్ వంతెనను ఎందుకు నిర్మించలేదని సీఎం రేవంత్ ప్రశ్నించారు. తమ ప్రభుత్వం వచ్చిన తరువాత రెండేళ్లలోనే బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేశామన్నారు. పదేళ్లలో అంబర్‌పేట్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టారా? అని బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు.

తెలంగాణలో తొలిసారిగా కవచ్ ప్రాజెక్ట్‌ను

# అమలు చేస్తున్నాం

## : కిషన్‌రెడ్డి



మహబూబ్‌నగర్, ఆగస్టు 31 : తెలంగాణ రాష్ట్రంలోని రైల్వేల అభివృద్ధికి అంకిత భావంతో తాము పనిచేస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కొత్త రైల్వే ట్రాక్‌లు, వాటిని ఉన్నతీకరణ చేసే విధంగా పనులు చేపడుతు న్నామని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఆధునికీకరణ పనులు కొనసాగుతున్న రైల్వేస్టేషన్ పనులను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ ఈరోజు (సోమవారం) పరిశీలి ంచారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. మహబూబ్‌నగర్‌ను రైల్వేహబ్‌గా మారుస్తు న్నా మని వెల్లడించారు. 5 వందేభారత్ రైళ్లను కేంద్రప్రభుత్వం తెలంగాణకు ఇచ్చిందని ప్రస్తా వించారు. మోదీ హయాంలోని పదేళ్లలో 100 కొత్త రైళ్లను తెలంగాణలో అందుబాటులోకి తీసుకు వచ్చామని వెల్లడించారు.తెలంగాణలో 42 రైల్వేస్టేషన్లను ఏకకాలంలో అభివృద్ధి చేస్తు న్నామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నామని చెప్పుకొచ్చారు.
2014కు ముందు రైల్వేస్టేషన్లు అధ్వానంగా ఉండేవని.. మారిందని తెలిపారు.

# బీజేపీ ఆఫీస్‌పై దాడి..

## కాంగ్రెస్‌పై బండి సంజయ్ ధ్వజం



హైదరాబాద్, ఆగస్టు 31 : హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయం వద్ద యూత్ కాంగ్రెస్ నేతలు వ్యవహరించిన తీరుపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ కార్యాలయం వద్ద ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి, ఆ పార్టీ కార్యాలయ గేటుకు నల్ల రంగు పూస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇంటెలిజెన్స్ వ్యవస్థ పనిచేస్తోందా? అని నిలదీశారు. పట్టపగలు బీజేపీ ఆఫీస్‌పై దాడి చేస్తుంటే పోలీసులు తమాషా చూస్తున్నారా? అని ధ్వజమెత్తారు.కాంగ్రెస్‌కు తొత్తులుగా పోలీసులు పనిచేస్తు న్నారా?.. కాంగ్రెస్‌కు తొత్తులుగా పోలీసులు పనిచేస్తున్నారా? అని బండి సంజయ్ మండిపడ్డారు. భాగ్యనగరం నడిబొడ్డున ఉన్న జాతీయ పార్టీ రాష్ట్ర కార్యాల యానికి రక్షణ కల్పించే బాధ్యత మీకు లేదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. యూత్ కాంగ్రెస్ నేతలు అరాచకం సృష్టిస్తోంటే అక్కడ పోలీసులెందుకు లేరు? అని నిలదీశారు.

ఇందిరమ్మ ఇళ్లు ఉన్న గ్రామాల్లోనే

# మేము ఓట్లు అడుగుతాం

## : మంత్రి పొంగులేటి

మహబూబాబాద్, ఆగస్టు 31 : రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పేదలకు సంక్షేమం అందించడం, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడం తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఏ ఎన్నికలు వచ్చినా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారని తెలిపారు. కేసముద్రంలో మంత్రి పొంగులేటి ఈరోజు (సోమవారం) పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో



మాట్లాడారు. 3,400 ఎకరాలకు పట్టాలు అందిస్తున్నాం..పేదల దీవెనలు, ప్రజల ఆశీర్వాదం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎప్పుడూ అండగా ఉంటాయని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. నిరంతరం ప్రజలతో కలిసి ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తామని వెల్లడించారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలు ఎలాంటి గోస పడ్డారో అందరికీ తెలుసునని అన్నారు. అప్పటి రెవెన్యూ మంత్రిగా ఉన్నవారు ప్రజలను కలిశారా?, ప్రజల సమస్యలు తెలుసుకున్నారా? ఇప్పుడు అలాంటి వారు తమకు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈరోజు 780 మంది రైతులకు, సుమారు 1,400 ఎకరాలకు పట్టా పాస్ పుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గంలో 3,400 ఎకరాల భూమికి రైతులకు పట్టాలు అందించామని చెప్పారు.

కేసీఆర్ పెట్టిన తిండి తిని ప్రశాంత్ రెడ్డి

# తండ్రీకూతుళ్లను విడదీశారు

## : కల్వకుంట్ల కవిత



నిజామాబాద్: బీఆర్ఎస్ మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిపై తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ పెద్ద కొడుకుగా ప్రశాంత్ రెడ్డి చెప్పుకుంటారని.. కానీ, మహాభారతంలో శకుని వంటి వ్యక్తి ఆయనని మండిపడ్డారు. జీవితంలో హరీశ్ రావు, సంతోశ్ కుమార్‌నైనా క్షమిస్తా.. కానీ ప్రశాంత్ రెడ్డిని మాత్రం క్షమించనని కవిత తేల్చి చెప్పారు. బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన రెండో రోజే కాంగ్రెస్ నాయకులను ఆయన కలిశారని ఆరోపించారు. కేసీఆర్ పెట్టిన తిండి తిని తండ్రీ, బిడ్డలను విడదీశారని కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు.
నిజామాబాద్‌లో నిర్వహించిన పాంచజన్య సంకల్ప సభలో కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాజకీయాల్లో కొత్త శక్తి రావాల్సిందేనని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. 'నిజామాబాద్ కోడలిగా ఇక్కడ పని చేశా. నాకు మళ్లీ ఒక అవకాశం ఇవ్వండి. మీరే నా ధైర్యం' అని కవిత అన్నారు. రాజకీయాలు చేయాలనుకుంటే తాను ఎక్కడికైనా, ఉన్నానని చెప్పారు.

ఇంకెంత మంది ఆడబిడ్డలు బలైతే

# ప్రభుత్వం మేల్కొంటుంది

## : హరీశ్ రావు

హైదరాబాద్, ఆగస్టు 31: తెలంగాణలో ఆడబిడ్డల భద్రత ప్రశ్నార్థకంగా మారడం సిగ్గుచేటని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. తుక్కుగూడలో నర్స్ హత్య ఘటనపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మాజీ మంత్రి స్పందించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజల ఆస్తులకే కాదని.. ప్రజల ప్రాణాలకు కూడా భద్రత లేకుండా పోయిందని విమర్శించారు. గురుకులంలో చదివి, పేదరికాన్ని జయించి నర్సుగా సేవలందిస్తున్న ఆడబిడ్డ దారుణహత్యకు గురికావడం తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. హత్య అనంతరం అత్యాచారం జరిగినట్లు వస్తున్న వార్తలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయన్నారు.



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అరాచకాలు పెరిగి, శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని, ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందని విమర్శించారు. హోం శాఖను కూడా నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. రాష్ట్రంలో పరిస్థితులు ఇంత దారుణంగా మారుతుంటే ఏం చేస్తున్నారని నిలదీశారు. ఇంకెంత మంది ఆడబిడ్డలు బలైతే ప్రభుత్వం మేల్కొంటుందని హరీశ్ ప్రశ్నించారు. 'మహిళలకు భద్రత కల్పించలేని మీకు హోం శాఖ నిర్వహించే నైతిక హక్కు ఉందా? ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, నిందితుడికి వెంటనే శిక్ష పడేలా చేయాలి. రాష్ట్రంలో దిగజారుతున్న మహిళల భద్రతను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని పక్షాన డిమాండ్ చేస్తున్నాం' అంటూ ఎక్స్‌లో హరీశ్‌రావు పోస్ట్ చేశారు.

# ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం..

## బీసీ డెడికేటెడ్ కమిషన్ గడువు పొడిగింపు


అమరావతి, ఆగస్టు 31 : ఆంధ్రప్రదేశ్‌లో బీసీ డెడికేటెడ్ కమిషన్ గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. కమిషన్ కాలపరిమితిని సెప్టెంబర్ 30వ తేదీ వరకు పెంచుతూ బీసీ సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీవో ఎంఎస్ నంబర్ -11ను ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో బీసీ డెడికేటెడ్ కమిషన్ తన అధ్యయనాన్ని కొనసాగించేందుకు మరింత సమయం లభించనుంది.రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో కొనసాగుతున్న బీసీ డెడికేటెడ్ కమిషన్ ప్రధానంగా స్థానిక సంస్థల్లో బీసీల వెనుకబాటుతనంపై అధ్యయనం చేస్తోంది. గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో బీసీల సామాజిక, ఆర్థిక,



రాజకీయ పరిస్థితులను కమిషన్ పరిశీలిస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేందుకు అవసరమైన అంశాలపై కమిషన్ అధ్యయనం చేస్తోంది. ఇందులో భాగంగా వివిధ ప్రాంతాల్లో బీసీల పరిస్థితి, వారి ప్రాతినిధ్యం, వెనుకబాటుతనానికి సంబంధించిన అంశాలను పరిశీలించే ప్రక్రియ కొనసాగుతోంది. కమిషన్ సేకరించిన సమాచారం, అధ్యయనం ఆధారంగా ప్రభుత్వానికి నివేదిక, సిఫార్సులు అందించే అవకాశం ఉంది.బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు సంబంధించిన నిర్ణయాలకు డెడికేటెడ్ కమిషన్ అధ్యయనం కీలకంగా మారనుంది. కమిషన్ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తదుపరి చర్యలు చేపట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో కమిషన్ గడువు పొడిగింపు ప్రాధాన్యం సంతరించుకుంది.

# ఇరాన్‌లో లక్ష మందికి పైగా నిరసనకారుల హత్య

## : ట్రంప్ సంచలన ఆరోపణలు..



అమెరికా: ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ ప్రభుత్వం లక్ష మందికి పైగా నిరసనకారులను చంపిందని ఆయన ఆరో పించారు. ఈ మరణాలకు బాధ్యులైన ఇరాన్ నాయకత్వంపై యుద్ధ నేరాల కింద విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ట్రంప్ సోమవారం తన సోషల్ మీడియా వేదిక 'ట్రూత్'లో ఇరాన్‌ను 'విఫల దేశం'గా అభివర్ణించారు ఇరాన్‌కు నౌకాదళం, వైమానిక దళం, కరెన్సీ లేవని, సైనికులు, పోలీసులకు జీతాలు చెల్లించడం లేదని, దేశంలో ద్రవ్యోల్బణం 300 శాతంగా ఉందని ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ అధికారికంగా ఒక 'విఫల దేశం'గా మారిందని ట్రంప్ వ్యాఖ్యానించారు. దేశ నాయకత్వం పూర్తిగా గందరగోళంలో ఉందని, దేశాన్ని సక్రమంగా నడిపించే పరిస్థితిలో లేదని ఆయన ఆరోపించారు ఇరాన్ తన దేశంలోని నిరసనకారులను చంపుతోందని, ఇప్పటివరకు లక్ష మందికి పైగా మరణించారని ట్రంప్ సంచలన ఆరోపణలు చేశారు ఈ మరణాలకు బాధ్యులైన వారిని యుద్ధ నేరాలపై విచారించాలని ఆయన అన్నారు. అయితే ట్రంప్ చేసిన ఆరోపణలపై ఎలాంటి ఆధారాలూ లేవు. లక్ష మంది నిరసనకారులు మరణించారన్న సంఖ్యను అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు లేదా స్వతంత్ర పరిశీలకులు ధ్రువీకరించలేదు.

# బీఆర్ఎస్‌లోకి యువత వలస

**- ఇతర పార్టీలకు చెందిన 60 మందికి పైగా యువకుల చేరిక**

**- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే ఆకర్షణ అంటున్న యువ నాయకులు**



ఎల్‌బీనగర్( మెదక్ టుడే)
ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి యువత మద్దతు పెరుగుతోంది. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన 60 మందికి పైగా యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. చైతన్యపురి డివిజన్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద డివిజన్ పార్టీ అధ్యక్షుడు తోట మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం నిర్వహించారు. ఇతర పార్టీలకు చెందిన యువ నాయకులు మణికంఠతో పాటు ఆయన మిత్రులు, 60 మందికి పైగా యువకులు బీఆర్ఎస్ కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తోట మహేష్ యాదవ్ నూతనంగా పార్టీలో చేరిన యువకులకు స్వాగతం పలికారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి చేస్తున్న కృషికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. యువత పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరడం పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని నాయకులు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మంది యు వకులు పార్టీలో చేరే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపూర్ లో ఉచిత వైద్య శిబిరం




చేగుంట, ఆగస్టు 31 మెదక్ టుడే న్యూస్ చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో మల్లారెడ్డి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించారు. దగ్గు, ఆయాసం, కీళ్ల నొప్పులు, చిన్న పిల్లల సమస్యలు, మహిళల ఆరోగ్య సమస్యలకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపూర్ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారుం

# ప్రజలే కేంద్రంగా.. ప్రగతే లక్ష్యంగా.. 1000 రోజుల ప్రజా పాలన బుడ్డ భాగ్యరాజ్



చేగుంట ఆగస్టు 31 మెదక్ టుడే న్యూస్
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జ్ దుబ్బాక టైగర్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో తెలంగాణలో కొత్త పాలనా అధ్యాయం ప్రారంభమైందని, మెదక్ డీసీ సీ కార్యదర్శి, బుడ్డ భాగ్యరాజ్ అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి ఉచిత విద్యుత్, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాల ద్వారా పేదలకు అండగా నిలుస్తున్నారని, విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఇవి కేవలం పథకాలు కాదని, ప్రజల జీవితాల్లో మార్పుకు బాటలు వేసే కార్యక్రమాలని అన్నారు. 1000 రోజుల పాలన ప్రజల కోసం చేసిన పనికి నిదర్శనమని, రాబోయే రోజులు తెలంగాణ అభివృద్ధికి స్వర్ణయుగానికి నాంది అని పేర్కొన్నారు.

# మహిళల భద్రతకు షీ టీమ్స్ నిరంతర నిఘా

**- జిల్లా వ్యాప్తంగా 5 ఈ పెట్టి కేసులు**

**- వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**




మెదక్,ఆగస్టు,31,మెదక్ టుడే న్యూస్:
మెదక్ జిల్లాలో మహిళలు, యువతులు,విద్యార్థినుల భద్రతకు జిల్లా పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు. మహిళలను వేధించడం,అసభ్యకరంగా ప్రవర్తించడం,ఈవ్‌టీజింగ్‌కు పాల్పడటం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలను అరికట్టేందుకు షీ టీమ్స్ నిరంతరం నిఘా కొనసాగిస్తున్నాయని తెలిపారు. జిల్లాలో షీ టీం సిబ్బంది ఆధ్వర్యంలో 33 అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి,షీ టీమ్స్ నిఘాలో మహిళలు, విద్యార్థులకు మహిళల భద్రత, వేధింపుల నివారణ, సైబర్ నేరాలపై అవగాహన కల్పించినట్లు ఎస్పీ తెలిపారు. మహిళలు తమకు ఎదురయ్యే వేధింపులపై భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. షీ టీమ్స్ నిఘాలో 62 మందిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు. వారిలో 57 మందికి కౌన్సెలింగ్ నిర్వహించి, 5 పెట్టీ కేసులు నమోదు చేసి,మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించినట్లు తెలిపారు. బహిరంగ ప్రదేశాలు, విద్యాసంస్థలు, రద్దీ ప్రాంతాల్లో షీ టీమ్స్ నిఘాను మరింత పటిష్టం చేస్తామని ఎస్పీ తెలిపారు. మహిళలు, బాలికల భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, వేధింపులు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# చేగుంట సబ్ స్టేషన్ లో లయన్స్ క్లబ్ హరితహారం - 42 మొక్కలు నాటింపు




చేగుంట, ఆగస్టు 31 మెదక్ టుడే న్యూస్
లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో ప్రోగ్రాం నెంబర్ 164 కింద సోమవారం చేగుంట సబ్ స్టేషన్ ఆవరణలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఎన్విరాన్మెంట్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ ఒంటరి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో 42 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో మొక్కల పెంపకం ఎంతో కీలకమని అన్నారు.
ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాజనకు రామచంద్రం, కార్యదర్శి బుర్కా నాగరాజు, ఫాస్ట్ ప్రెసిడెంట్ శంభుని శ్రీనివాస్, సభ్యులు ఆకుల సంజీవ్, ఏడీ శ్వేత, ఏఈలు కార్తీక్, మదన్, ప్రేమ్ కుమార్, దేవరాజ్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి

**- ప్రజల సమస్యల పరిష్కారంలో పారదర్శకత తప్పనిసరి**

**- జాప్యం లేకుండా సమస్యలు పరిష్కరించాలి: ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్**



మెదక్,ఆగస్టు,31,మెదక్ టుడే న్యూస్:
ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదుపై చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు సత్వర న్యాయం అందించాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎస్పీ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు భూ వివాదాలు,కుటుంబ సమస్యలు, ఆర్థిక మోసాలు,వేధింపులు తదితర అంశాలపై ఫిర్యాదులు అందజేశారు. ప్రతి ఫిర్యాదుపై సమగ్రంగా విచారణ చేపట్టి చట్టపరమైన నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చేయరాదని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రతి ఫిర్యాదును బాధ్యతగా పరిగణించి, విచారణ పురోగతిని ఫిర్యాదు దారులకు ఎప్పటికప్పు డు తెలియజేయాలని సూచించారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం ద్వారా పోలీస్ శాఖపై విశ్వాసం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యమని ఎస్పీ తెలిపారు. సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరించాలని సూచించారు. ప్రజలు ఎలాంటి భయం, సంకోచం లేకుండా పోలీసులను సంప్రదించాలని, ప్రతి ఫిర్యాదును చట్టపరంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారు.

# రెడ్డిపల్లిలో భూభారతి రీ సర్వే



చేగుంట, ఆగస్టు 31 చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామంలో భూభారతి రీ సర్వే పనులను రెవెన్యూ అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల సర్వేయర్ మొగులయ్య, సర్వేయర్లు ఎస్.రమణ, బాలకృష్ణ మాట్లాడుతూ.. భూముల రీ సర్వేలో ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. భూభారతి రీ సర్వే పై ప్రజలు కూడా సహకరించాలని కోరారు. తొలి విడత పైలెట్ ప్రాజెక్టుగా ఇబ్రహీంపూర్, రెడ్డిపల్లి, రాంపూర్, చేగుంట గ్రామాలను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. రైతులందరూ సహకరించాలని కోరారు.

# నిరుపేదలకు సీఎం సహాయనిధి ఆపన్నహస్తం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**బాధితుడికి రూ. 2.50 లక్షల ఎల్‌ఓసీ అందజేత**



పటాన్‌చెరు, ఆగస్టు 31:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి
ఆపత్కాలంలో నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తోందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన పోచాలు అనే వ్యక్తి గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం బాధిత కుటుంబం ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఆయన సీఎం సహాయనిధికి దరఖాస్తు చేయించారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి రూ. 2,50,000/- (రెండు లక్షల యాభై వేల రూపాయల) విలువైన ఎల్‌ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరైంది. సోమవారం సాయంత్రం పటాన్‌చెరులోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు ఈ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నుంచి తగిన వైద్య సాయం అందేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాలో సెప్టెంబర్ 1 నుంచి పోలీస్ యాక్ట్ అమలు

**- ధర్నాలు.. రాస్తారోకోలకు ముందస్తు అనుమతి తప్పనిసరి**

**- మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి శ్రీనివాస రావు ఐపీఎస్**

**మెదక్,ఆగస్టు,31,మెదక్ టుడే న్యూస్:**
మెదక్ జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా సెప్టెంబర్ 1 నుండి 30వ తేదీ వరకు జిల్లా వ్యాప్తం గా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ -- 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ తెలిపారు. ఈసమయంలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఏవిధమైన ధర్నాలు, రాస్తారోకోలు,నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని జిల్లా ఎస్పీ తెలిపారు.అలాగే ప్రజల/ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవ్యతిరేక చర్యలు, అశాంతి సృష్టించే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు.శాంతి భద్రతల నిర్వహణలో ఎవరైనా విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా ప్రజలు,ప్రజా ప్రతినిధులు,వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసులు చేపడుతున్న చర్యలకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.




# రెడ్డిపల్లిలో భూభారతి రీ సర్వే



**చేగుంట,ఆగస్టు,31,మెదక్ టుడే న్యూస్:**
చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామంలో భూభారతి రీ సర్వే పనులను రెవెన్యూ అధికారులు ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల సర్వేయర్ మొగులయ్య, సర్వేయర్లు ఎస్.రమణ, బాలకృష్ణ మాట్లాడుతూ.. భూముల రీ సర్వేలో ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. భూభారతి రీ సర్వే పై ప్రజలు కూడా సహకరించాలని కోరారు. తొలి విడత పైలెట్ ప్రాజెక్టుగా ఇబ్రహీంపూర్, రెడ్డిపల్లి, రాంపూర్, చేగుంట గ్రామాలను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. రైతులందరూ సహకరించాలని కోరారు.

# హెచ్ఐవీ టెస్ట్ చేయించుకోవాలా

## - అయితే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి




తెలంగాణ రాష్ట్రంలో హెచ్ఐవీ బాధితులు లక్షన్నర మంది వరకు ఉంటారని ప్రభుత్వం అంచనా వేసింది. వీరిలో ఆసుపత్రులకు వచ్చి చికిత్స తీసుకుంటున్నవారు దాదాపు 1,30,000 మంది వరకు ఉంటారు. మరో 20 వేల మంది ట్రీట్?మెంట్ తీసుకుంటున్నారా? లేదా అనే విషయాలు మాత్రం తెలియడం లేదు. ఈ నేపథ్యంలో మిగతా వారిని కూడా గుర్తించి చికిత్స అందించేందుకు రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (టీఎస్ఏసీఎస్-టీసాక్స్) వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టింది.యువత కూడా ఎక్కువగానే ఉండే ఛాన్స్ : సాధారణంగా హెచ్ఐవీ అనుమానితులు డాక్టర్ల వద్దకు వచ్చి నిర్ధారణ చేసుకునేందుకు కాస్త వెనకాడతారు. సెక్స్ వర్కర్లతో పాటు కొన్ని హైరిస్క్ గ్రూప్‌ల్లోనే ఎక్కువ మంది హెచ్?ఐవీ వ్యాధి బారిన పడే ప్రమాదం ఉంటుంది. వీరిలోనూ యువత కూడా ఎక్కువగా ఉండే అవకాశం లేకపోలేదు. ఇలాంటి వారి కోసం టీసాక్స్ క్యూఆర్ కోడ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. రైల్వే స్టేషన్లు, బస్‌స్టేషన్లు, ఇతర బహిరంగ ప్రదేశాలు, ఆన్‌లైన్ వేదికల్లో క్యూఆర్ కోడ్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు.వ్యక్తిగత వివరాలేవీ అడగరు : క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేశాక అందులో ముందుగా రాష్ట్రాన్ని ఆ తర్వాత జిల్లాను నమోదు చేయాలి. ఆ తర్వాత ఏడు రకాల ప్రశ్నలు ఒకదాని తర్వాత ఒకటి వస్తాయి. వాటికి మనం సమాధానాలను అవును, కాదు రూపంలో ఇవ్వాల్సి ఉంటుంది. ఇందులో మొబైల్ నంబరు తప్ప పేరు సహా ఏ ఇతర వ్యక్తిగత వివరాలకు సంబంధించిన వాటిని అడగరు. ఈ ప్రశ్నలన్నింటికీ నిజాయతీగా అవును, కాదు అని సమాధానం ఇస్తే సదరు వ్యక్తికి హెచ్ఐవీ రిస్క్ ఉందా లేదా అనే అంచనాకు రావచ్చు. రిస్క్ ఉన్నట్టు తేలినప్పటికీ వ్యాధి నిర్ధారణ అయినట్టు మాత్రం భావించవద్దు. మళ్లీ తదుపరి మరో రెండు టెస్టులు చేయాల్సి ఉంటుంది.30 వేల మంది వాడారు : ఇందుకోసం దగ్గర్లోని యాంటీ రిట్రోవైరల్ థెరపీ (ఆర్ట్) కేంద్రాలకు వెళ్లాల్సి ఉంటుంది. ఆ వివరాలను కూడా అక్కడే తెలుసుకునే వీలుంటుంది. తెలంగాణలో వచ్చే రెండు నెలల పాటు హెచ్ఐవీ, ఇతర సుఖ వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు అనేక రకాల కార్యక్రమాలను టీసాక్స్ చేపట్టనుంది. ఇప్పటికే ఆగస్టు 12 నుంచి క్యూ ఆర్ కోడ్ విధానాన్ని అమలుకు తీసుకురాగా దాదాపు 30 వేల మంది దాన్ని వాడుకున్నారు. 2 వేల మంది అన్ని ప్రశ్నలకు సమాధ్యా చాలా స్పష్టమైన తేడా ఉంది. హెచ్?ఐవీ అనేది ఒక వైరస్. అది శరీరంలోకి ప్రవేశించిన తర్వాత, మనల్ని రోగాల బారిన పడకుండా రక్షించే రోగనిరోధక శక్తిని (4 కణాలను) క్రమంగా బలహీనంగా చేస్తుంది. ఒక వ్యక్తి శరీరంలో హెచ్?ఐవీ వైరస్ ఉన్నంత మాత్రాన అతనికి ఎయిడ్స్ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణకు రాకూడదు. సరైన మందులు వాడుతూ దశాబ్దాల పాటు సాధారణ జీవితాన్ని గడపవచ్చు.అడ్వాన్స్?డ్? దశ : ఎయిడ్స్? అంటే ఇది వైరస్ కాదు, ఎ×ఎ సంక్రమణకు సంబంధించిన అడ్వాన్స్?డ్? దశ. హెచ్?ఐవీ సోకిన వ్యక్తికి సరైన సమయంలో చికిత్స అందకపోతే సుమారు 8 నుంచి 10 ఏళ్ల తర్వాత అతని రోగనిరోధక శక్తి పూర్తిగా నాశనమైపోతుంది. దీని వల్ల, టీబీ (ఒబఎవతీఎబశ్రీశింఱం), నిమోనియా వంటి చిన్న చిన్న ఇన్‌ఫెక్షన్లు కూడా శరీరాన్ని తీవ్రంగా ఇబ్బంది పెడతాయి.

# రసాయన శాస్త్రంలో వై.రాజేందర్ రెడ్డికి పీహెచ్.డీ.

**పటాన్‌చెరు, ఆగస్టు 31:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి వై. రాజేందర్ రెడ్డి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'లక్షిత ఆంకాలజీ ఔషధాలైన ఇబ్రూటినిబ్, బుసుల్ఫాన్, లాపటినిబ్, రుక్సోలిటినిబ్ లలో మలినాల ప్రొఫైలింగ్, నిర్మాణ వివరణ కోసం అధునాతన విశ్లేషణాత్మక పద్ధతుల'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఎం.ఎస్. సురేంద్ర బాబు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ రాజేందర్ రెడ్డి పరిశోధన, ఇబ్రూటినిబ్, బుసల్ఫాన్, లపాటినిబ్, రుక్సోలిటినిబ్ అనే నాలుగు ముఖ్యమైన ఆంకాలజీ ఔషధాలపై దృష్టి సారించినట్టు తెలియజేశారు. వాటి స్థిరత్వాన్ని అంచనా వేయడానికి, విచ్ఛిన్న ఉత్పత్తులను, ప్రక్రియ-సంబంధిత మలినాలను గుర్తించడానికి, ఇంకా వాటి నిర్మాణాలను విశ్లేషించడానికి అధునాతన విశ్లేషణాత్మక పద్ధతులను అభివృద్ధి చేసినట్టు తెలిపారు. ప్రిపరేటివ్ క్రోమాటోగ్రఫీలను ఏకీకృతం చేయడం ద్వారా, ఈ అధ్యయనం మలినాలు ఏర్పడటానికి గల సంభావ్య



యంత్రాంగాలను కూడా స్థాపించిందన్నారు. ఇది ఔషధ భద్రత, నాణ్యత, నియంత్రణలను మెరుగుపరచడానికి దోహదపడినట్టు వివరించారు.ఈ పరిశోధన, విశ్లేషణాత్మక ఖచ్చితత్వానికి ఎటువంటి రాజీ పడకుండా, నమూనా పూర్వ-శుద్ధీకరణ, సంక్లిష్ట సంగ్రహణ ప్రక్రియలను తగ్గించడం ద్వారా, సరళమైన, తక్కువ ఖర్చు, పర్యావరణ స్పృహతో కూడిన విశ్లేషణాత్మక విధానాన్ని మరింత వెల్లడించిందన్నారు.డాక్టర్ రాజేందర్ రెడ్డి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, రసాయ శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించడమే గాక, ఔషధ రసాయన శాస్త్ర పరిశోధనకు ఆయన చేసిన విలువైన కృషిని ప్రశంసినట్టు వివరించారు. డాక్టరేట్ పరిశోధన అంతటా అంకితభావంతో మార్గనిర్దేశనం చేయడంతో పాటు సలహాలు అందించినందుకు ప్రొఫెసర్ సురేంద్ర బాబును కూడా అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రతి వార్డును అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దడమే లక్ష్యం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**రూ.3.40 కోట్ల పనులకు శంకుస్థాపన**

**-ఇస్నాపూర్ మున్సిపాలిటీలో**

**ముమ్మరంగా అభివృద్ధి పనులు**

**పటాన్‌చెరు, ఆగస్టు 31:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇస్నాపూర్ మున్సిపాలిటీని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నామని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో మౌలిక వసతులు మెరుగుపరుస్తూ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని ఇస్నాపూర్, చిట్కుల్, లకడారం వార్డుల్లో రూ.3 కోట్ల 40 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి, ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపడు తున్నామని తెలిపారు. ప్రధానంగా రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్యం వంటి కీలక రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకుండా మున్సిపాలిటీలోని అన్ని వార్డులకూ సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రజా సమస్యలు, విజ్ఞప్తుల ఆధారంగా త్వరితగతిన పరిష్కార మార్గాలు చూపుతున్నామని తెలిపారు.నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పనులు పూర్తి చేయాలిశంకుస్థాపన చేసిన పనులను నిర్ణీత గడువులోగా, అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుమలత శ్రీకాంత్, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, నాయకులు పాండు, నరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు నరేందర్ రెడ్డి, రాహుల్ రెడ్డి, సంధ్య నవీన్ రెడ్డి, కిషోర్ రెడ్డి, వెంకటేష్, ఈశ్వ రమ్మ, జనార్ధన్ రెడ్డి, ఆంజనేయులు, మమత అరుణ్, రాజు, లత





వెంకటేష్, కో-ఆప్షన్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, సోనియా రాజు, నిజాముద్దీన్ బాబా, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేరాజ్ ఖాన్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నేతలు

**- పటాన్‌చెరు నియోజకవర్గ సమస్యలపై చర్చించిన మాణిక్ యాదవ్, ఆదర్శ్ రెడ్డి**

**- ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటా: మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు**



**పటాన్‌చెరు, ఆగస్టు 31:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**



మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును వారి నివాసంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాణిక్ యాదవ్, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్‌లు హరీష్ రావును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా మాట్లాడారు.ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని తాజా రాజకీయ పరిణామాలు, స్థానిక ప్రజా సమస్యలపై హరీష్ రావుతో నేతలు సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, అభివృద్ధి పనుల ఆవశ్యకతను సీనియర్ నాయకుడు మాణిక్ యాదవ్ మాజీ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.సమస్యలపై మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సానుకూలంగా స్పందించారు. పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలో ఏ సమస్య వచ్చినా పార్టీ శ్రేణులు ప్రజల పక్షాన నిలబడి పోరాడాలని, నిరంతరం ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా నేతలకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫిర్యాదు చేయలేం - కొత్త ఓటరుగా నమోదు చేసుకోలేం



హైదరాబాద్ ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో నోటీసులు, ఫిర్యాదులు, అభ్యంత రాలు, కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పు నకు కావా ల్సిన ఫారాలు 6, 7, 8 అందు బాటులో లేకపో వడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రతి పోలింగ్ బూత్ అధికారి (బీఎల్‌వో) వద్ద ఈ పత్రాలను ఉంచాలని ఎన్నికల సంఘం అధి కారులు ఆదేశాలు జారీ చేసినా కూడా ఇది ఎక్క డా అమలు కావడం లేదు. నోటీసులతో పాటు ఇతర ఫారాల ప్రింటింగ్ బాధ్యతలను జిల్లాల వారీగా ఆయా జిల్లా ఎన్నికల అధికారులకు (డీఈవోలకు) రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ కార్యాల యం అధికారులు ఇప్పటికే అప్పగించారు. ఫారాలు లేవని చెప్పిన అధికారులు : నియోజకవర్గాల వారీగా ఈ ఫారాలను ముద్రించుకోవాలని, ఈ బాధ్యతలను ఎన్నికల నమోదు అధికారులకు (ఈఆర్వోలకు) ఇచ్చారు. ఈఆర్వోలు ఈ ప్రక్రియలో కేవలం నోటీసుల ప్రింటింగ్‌కే పరిమితం అయ్యారు. ఓటర్లకు కావాల్సిన పత్రాలను ఏదో విధంగా సర్దుబాటు చేయాలని ఏఈఆర్వోలు, బీఎల్‌వో సూపర్‌వై జర్లకు ఈఆర్వోలు ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఇది ఖర్చుతో కూడిన వ్యవహారం కావడంతో వీరు కూడా ఎక్కువగా పట్టించుకోవడం లేదు. ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన గ్రామ, వార్డు సభల్లో అందుకు సంబంధించిన ఫారాలు లేవని, మీసేవా లేదా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అక్కడి అధికారులు పేర్కొనడం గమనార్హం. 6, 7, 8 ఫారాలు అందుబాటులో లేకపోవడంపై పలు రాజకీయ పార్టీలు సైతం తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. ఇటీవల ఓ జిల్లా పరిధిలో ఫారాలు 6, 7, 8 ప్రత్యేకంగా ప్రింటింగ్ చేయడం లేదని, ఇంటర్నెట్, జిరాక్స్ సెంటర్లలో తీసుకోవాలని ఓటర్లకు చెప్పాలని స్థానిక ఎమ్మార్వోలకు అనధికారిక ఉత్తర్వులు జారీ అయినట్లు సమాచారం. దీంతో ఆ జిల్లా పరిధిలో ఎక్కడా వీటికి సంబంధించిన అప్లికేషన్ పేపర్లను అందించడం లేదు. సర్?లో భాగంగా ఎన్యూమ రేషన్ పత్రాల పంపిణీ, సర్వే సమయంలో తమ జిల్లా పరిధిలో అక్కడక్కడ మాత్రమే 10 నుంచి 20 మధ్య ఫారం-6ను అందించారని, అవి కూడా ఏమాత్రం సరిపోవని కొంతమంది బీఎల్‌వోలు అంటున్నారు. ఫారం-6, 7తో పాటు డిక్లరేషన్ పత్రాలు కూడా అవసరం అవుతాయని, అవి కూడా ఎక్కడా అందుబాటులో లేవని చెబుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్(క్యూర్) పరిధిలో వీటి అవసరం మరింత ఎక్కువగా ఉండనుంది. ఈ ఏడాది అక్టోబరు 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన వారు కొత్త ఓటరుగా రిజిస్టర్? కావడానికి అవకాశం ఉంది. ఇటీవల విడుదల చేసిన ఓటర్ల ముసాయిదా జాబితాలో 73.39 లక్షల మంది ఏఎస్‌డీడీ (చిరునామాలో లేకపోవడం, నకిలీ, వలస వెళ్లడం, మృతి చెందడం) ఓటర్లను తొలగించినట్లు ఎన్నికల సంఘం అధికారులు ప్రకటించారు. ఎక్కడైనా ఈ ఓటర్లను పొరపాటున తొలగిస్తే మళ్లీ ఫారం-6 ద్వారా కొత్తగా నమోదు చేసుకోవాల్సిందేనని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. చాలా చోట్ల ఎన్యూమరేషన్ పేపర్లను పంపిణీ చేయకుండానే ఆ ఓటర్లను నేరుగా ఏఎస్‌డీడీ జాబితాలో చేర్చారు. కనీసం మళ్లీ కొత్త ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఫారం-6తో డిక్లరేషన్ పత్రాలు అందుబాటులో లేకపోతే ఎలా? అనే ప్రశ్నలు ఎక్కువగా వస్తున్నాయి. పలువురు ఓటర్లకు గతంలో నివాసం ఉన్నచోటనే ఎన్యూమరేషన్ పత్రాలు అందించడంతో అక్కడే పత్రాలను పూర్తి చేసి ఇచ్చారు. వారు ప్రస్తుతం నివాసం ఉంటున్న అడ్రస్?కు మార్చుకోవాలంటే ఫారం-8 అవసరం. అలాగే పేర్లలో ఏ చిన్న అక్షర దోషాలు ఉన్నా సరి చేసుకోవాలన్నా ఇదే పత్రం కావాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఈ పత్రాలు కూడా ఎక్కడా అందుబాటులో ఉండటం లేదు. ఓటర్ల ముసాయిదా జాబితాలో అనుమానం ఉన్న ఓటర్లను తొలగించాలన్నా, ఫిర్యాదులు చేయాలన్నా ఫారం-7 తప్పనిసరిగా ఉండాలి.

# ఎడ్యుకేషన్ హబ్‌గా హుస్నాబాద్: మంత్రి పొన్నం ప్రభాకర్



**సిద్దిపేట జిల్లా, ఆగస్టు 31:** జిల్లాలోని హుస్నాబాద్ మండలం ఉమ్మాపూర్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన కొనసాగుతోంది. ఉమ్మాపూర్‌లో రూ.7.28 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న శాతవాహన యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల బాలికలు, బాలుర నూతన హాస్టల్ భవనాలకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. హుస్నాబాద్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తామన్నారు. వచ్చే సంవత్సరం ఆగస్టు లోపు ఇంజినీరింగ్ కళాశాలను పూర్తి చేసి జాతీయ జెండా ఎగరవేస్తామని చెప్పారు. తెలంగాణలోనే మొట్టమొదటిసారిగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ హుస్నాబాద్ నియోజకవర్గంలోనే పూర్తవుతుందని మంత్రి తెలిపారు. శాతవాహన యూనివర్సిటీ కళాశాలకు త్వరలో మరో రెండు బస్సులను తీసుకొస్తామని వెల్లడించారు. విద్యా ప్రమాణాలు బాగుంటేనే విద్యా సంస్థలు అభివృద్ధి చెందుతాయన్నారు. త్వరలో హుస్నాబాద్‌కు కబడ్డీ అకాడమీని తీసుకొస్తామన్నారు. సౌకర్యాలు ర్యాంకులు తెచ్చే బాధ్యత మీది అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# మజ్లిస్‌లో ధిక్కార స్వరం.. రాజీనామాకు ఎమ్మెల్సీ రహ్మత్ ససేమిరా



**హైదరాబాద్:** రహ్మత్ బేగ్ వ్యవహారం మజ్లిస్ పార్టీకి తలనొప్పిలా మారింది. ఓ బాలికను లైంగికంగా వేధిం చారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న రహ్మత్ బేగ్‌ను ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని మజ్లిస్ అధిష్ఠానం ఆదేశించింది. కానీ, మూడు రోజులైనా ఆయన రాజీనామా చేయలేదు. పైగా.. తాను ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీనామా చేయబోనంటూ ధిక్కార స్వరం వినిపించడం పార్టీ శ్రేణుల్లో కలకలం రేపుతోంది. మజ్లిస్ ఎమ్మెల్సీ రహ్మత్ బేగ్.. ఓ బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఇటీవల ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో పార్టీ ఆయనపై సస్పెన్షన్ వేటు వేసింది. దాంతోపాటు ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేయాలని ఆదేశించింది. అయితే పరారీలో ఉన్న రహ్మత్ బేగ్

# తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ ఏఐసీసీతో కీలక చర్చలు



హైదరాబాద్ :తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై మంగళ, బుధవారాల్లో దిల్లీలో కాంగ్రెస్ హైకమాండ్?తో కీలక చర్చలు జరిగే అవకాశాలున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపు అంశంపై రేపు జలశక్తి శాఖ నిర్వహి ంచనున్న మీటింగ్?లో పాల్గొనేందుకు సోమ వారం లేదా మంగళవారం ఉదయం సీఎం రేవంత్‌రెడ్డి హస్తినకు వెళ్తారని విశ్వసనీయ సమాచారం. ఒకటో తేదీన అక్కడే ఉండి 2వ తేదీన దిల్లీలో జరిగే వై.ఎస్. అవార్డు ప్రదానో త్సవంలోనూ సీఎం పాల్గొంటారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహే శ్‌కుమార్‌గౌడ్ హాజరుకానున్నా రు.ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్న కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సోమవారం రాత్రివరకు దిల్లీ చేరుకుంటారని తెలుస్తోంది. ఆయన వచ్చిన తర్వాత మంగళ, బుధవారాల్లో పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జు ఖర్గే, అగ్రనేత రాహుల్‌గాంధీలతో ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్‌గౌడ్, భట్టి విక్రమార్క తెలంగాణ రాజకీయాలపై చర్చి స్తారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. మంత్రివర్గ విస్తరణపై స్పష్టత కోసమే అగ్రనేతలతో రాష్ట్ర ముఖ్యనేతల భేటీ జరగబోతున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మంత్రి పదవులు ఆశిస్తున్న పలువురు నేతలు కూడా తమకు అవకాశం కల్పించాలని కాంగ్రెస్ అధినాయకత్వాన్ని కోరేందుకు 1, 2 తేదీల్లో దిల్లీకి వెళ్లేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. వచ్చే నెల ఏడో తేదీన శాసనసభ, మండలి సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. దానికి ముందు రాష్ట్ర కేబినెట్ సమావేశం కూడా జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ లోగా మంత్రివర్గంలో మార్పులు జరిగే అవకాశాలు లేకపోలేదని సీనియర్ నేతలు కూడా మాట్లాడుకుంటున్నారు. కేసీ రాగానే మారనున్న పరిణామాలు! : కేసీ వేణుగోపాల్ దిల్లీకి రాగానే తెలంగాణ నేతలతో జరిపే చర్చలతో పరిణామాలు మారతాయని నాయకులు అంచనా వేసుకుంటున్నారు. మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి వ్యవహార శైలిపై క్రమశిక్షణ వ్యవహారాల కమిటీ(డీఏసీ) విచారణ జరిపి ముమ్మర చర్యలు తీసుకోవాలని ఇటీవల పీసీసీకి నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ రిపోర్టును పీసీసీ మీనాక్షి నటరాజన్?కు అందజేసింది. ఆమె దాన్ని ఏఐసీసీకి పంపించారు. ఈ నివేదిక ఇచ్చిన తర్వాత భట్టి విక్రమార్క బెంగళూరు వెళ్లి ఖర్గేను ప్రత్యేకంగా కలసి చర్చించి వచ్చారు. రాష్ట్ర రాజకీయ పరిణామాలపై భట్టి ఖర్గేకు క్షుణ్ణంగా వివరించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కమిటీ సిఫార్సులపై కేసీ వేణుగోపాల్, ఖర్గేలు రాష్ట్ర నేతలతో మంగళ, బుధవారాల్లో చర్చించే అవకాశాలున్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా ఒకవేళ కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తప్పించి ఏఐసీసీ నిర్ణయిస్తే ఆమె స్థానంలో బీసీ వర్గాలకే చెందిన వేరే నేతలకు చోటుకల్పించాల్సి ఉంటుందని, ఎవరిని తీసుకోవాలనే అంశంపైనా చర్చలు కూడా జరగనున్నట్లు తెలుస్తోంది. పలువురు బీసీ సామాజిక వర్గాల నేతల పేర్లు పార్టీ పరిశీలనలో ఉన్నాయి. అది నిజమే కానీ : కేబినెట్ విస్తరణ జరిగితే ఒకరికేనా లేక ఇద్దరు, ముగ్గురికి చోటు కల్పించడానికి అవకాశాలునా న్నాయా? అనే అంశంపైనా చర్చలు ఉంటాయని తెలుస్తోంది. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్‌లో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాల్సి కారణంగా నగరానికి మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించాలని కొందరు నేతలు గట్టిగా కోరుతున్నట్లు సమాచారం. మంత్రివర్గ విస్తరణ ఉంటుందనేది వాస్తవం. కానీ, ఎప్పుడు ఉంటుందనే కచ్చితమైన తేదీ మాత్రం ఏఐసీసీ నిర్ణయం తర్వాతే తెలుస్తుందని కాంగ్రెస్

# తెలంగాణలో గోదావరి పుష్కరాలు - రూ.1000 కోట్లతో ఘాట్‌ల అభివృద్ధి పనులు



హైదరాబాద్ గోదావరి పుష్కరాలకు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఘాట్‌లను అభివృద్ధి చేసేందుకు రూ.వెయ్యి కోట్లతో ముమ్మర ఏర్పాట్లు చేపట్టారు. ఈ క్రతువులో నీటిపారుదల శాఖ కీలక పాత్ర పోషిస్తోంది. 2027, జూన్ 26 నుంచి జులై 7 వరకు 12 రోజుల పాటు ఘనంగా నిర్వహించే గోదావరి పుష్కరాలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కోటి మంది భక్తులు తరలివస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భద్రాచలం, పినపాక నియోజకవర్గాల్లో మొత్తం అయిదు చోట్ల రూ.48.9 కోట్లతో స్నాన ఘాట్‌ల నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు మొదలయ్యాయి. రద్దీని అనుసరించి ఇంకా కొంత నిధితో తాత్కాలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తారు. తొలి దశ పనుల కోసం ఇప్పటికే శంకుస్థాపన కార్యక్రమం పూర్తయింది. మిగతా పనులు త్వరలో ప్రారంభించి పుష్కరాలు జరిగే నెల రోజుల ముందు అందుబాటులోకి తేనున్నట్టు ఇంజినీరింగ్, ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు. పినపాక, అశ్వాపురం మండలాల్లో : 2015లో జరిగిన పుష్కరాలతో పోల్చితే ప్రచార సమాచార వ్యవస్థ ఇప్పుడు చాలా వేగంగా పెరిగింది. అప్పటికంటే రోడ్లు, రవాణా మార్గాలు కూడా మెరుగ య్యాయి. కొవిడ్ ప్రభావంతో ఎక్కువ మంది లైఫ్ స్టైల్లో కూడా చాలా మార్పులు సంభవించాయి. టూరిజం, ఆధ్యాత్మిక సంచారానికి ఇప్పుడు అత్యంత ప్రాధాన్యం పెరిగింది. ఈ క్రమంలో వచ్చే పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని అశ్వాపురం మండలం చింతిర్యాల, పినపాక మండలం చింతలబయ్యా రం గ్రామాల్లో గోదావరి నది వద్ద రూ.2.25 కోట్ల చొప్పున రూ.4.5 కోట్లతో నూతనంగా ఘాట్‌లను నిర్మించాలని ప్రతిపాదించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చొరవ తీసుకుని వీటిని మంజూరు చేయాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోరినట్లు ఆయా వర్గాలు తెలిపాయి. చర్ల మండలంలోను ఒక ఘాట్ ఉంటే జనాభా రద్దీ సమస్యను సులభంగా పరిష్కరించవచ్చని భావిస్తున్నారు. భద్రాచలం కీలకం : బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న ఘాట్‌ల విశిష్టతను పరిశీలిస్తే ఇందులో భద్రాచలం అత్యంత కీలకం. రాములవారి దర్శనం కోసం వచ్చే భక్తులు పుష్కర స్నానం చేస్తారు. రోజుకి 4 లక్షల మంది భద్రాచలం ఘాట్‌కు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నా గతంలోని పుష్కరాల సమయంలోనే లోనే రోజుకు నాలుగైదు లక్షల చొప్పున జనాలు వచ్చారు. ఈ క్రమంలో తొక్కిసలాటకు అవకాశాలు లేని విధంగా కరకట్ట కింది భాగంలో రూ.కోటితో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో సర్వీస్ రోడ్డును నిర్మించేందుకు సన్నాహాలు మొదలయ్యాయి. రూ.17.6 కోట్లతో జిల్లాలో పలుచోట్ల రోడ్లు, భవనాల శాఖ రోడ్లను నిర్మించేందుకు టెండర్‌లను ఫైనల్ చేసే పనిలో అధికారులు నిమగ్నమ య్యారు. భద్రాచలంలో పుష్కరాలు కీలకం : పుష్కరాలకు భద్రాచలం ఆలయానికి కలిపి ప్రభుత్వం రూ.351 కోట్ల నిధులను కేటాయించింది. వీటిలో మొదటి విడతగా భద్రాద్రి ఆలయ అభివృద్ధికి రూ.200.89 కోట్ల నిధులను మంజూరు చేశారు. ఈ నిధులతో భద్రచలం ఆలయ అభివృద్ధి, పునర్నిర్మాణ పనులు కూడా ప్రారంభం అయ్యాయి. ఆలయ ఆగమ శాస్త్రాన్ని అనుసరించి ఆలయ అర్చకులు వేద పండితులు వాస్తు నిపుణులు చెప్పినట్లుగా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయాన్ని పునర్నిర్మాణం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గత మే నెలలో గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల సంగమంలో అంత్య పుష్కరాలను తెలంగాణ ప్రభుత్వం విజయవంతంగా నిర్వహించింది. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసి భక్తుల నుంచి ప్రశంసలు కూడా పొందింది. కాళేశ్వరంలో ఈ అంత్య పుష్కరాలకు ప్రజల నుంచి చాలా ఆదరణ లభించింది.

# బీజేపీ ఆఫీస్‌పై దాడి.. కాంగ్రెస్‌పై బండి సంజయ్ ధ్వజం



**హైదరాబాద్, ఆగస్టు 31 :** హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయం వద్ద యూత్ కాంగ్రెస్ నేతలు వ్యవహరించిన తీరుపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ కార్యా లయం వద్ద ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి, ఆ పార్టీ కార్యాలయ గేట ుకు నల్ల రంగు పూస్తుంటే పోలీసులు ఏం చేస్తు న్నారు? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇంట ెలిజెన్స్ వ్యవస్థ పనిచేస్తోందా? అని నిలదీశారు. పట్టపగలు బీజేపీ ఆఫీస్‌పై దాడి చేస్తుంటే పోలీసులు తమాషా చూస్తున్నారా? అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌కు తొత్తులుగా పోలీసులు పనిచేస్తున్నారా?..కాంగ్రెస్‌కు తొత్తులుగా పోలీసులు పనిచేస్తున్నారా? అని బండి సంజయ్ మండిపడ్డారు. భాగ్యనగరం నడిబొ డ్డున ఉన్న జాతీయ పార్టీ రాష్ట్ర కార్యాలయానికి రక్షణ కల్పించే బాధ్యత మీకు లేదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. యూత్ కాంగ్రెస్ నేతలు అరాచకం సృష్టిస్తోంటే అక్కడ పోలీసులెందుకు లేరు? అని నిలదీశారు. పోలీసుల వైఫల్యానికి మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. తమ సహనాన్ని చేతగానితనంగా భావిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని వార్నింగ్ ఇచ్చారు. ఖబడ్దార్ కాంగ్రెస్ నేతల్లారా.... తాము తలుచుకుంటే బయట తిరగలేరని బండి సంజయ్ హెచ్చరించారు. యూత్ కాంగ్రెస్ నేతల చర్యకు మించి ప్రతి చర్యలు. ఈ ఘటనకు కారణమైన వారిని అరెస్ట్ చేసి చట్టం ముందు సాయంత్రంలోపు నిలబెట్టాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యూత్ కాంగ్రెస్ నేతల చర్యకు మించి ప్రతి చర్యలు ఉంటాయని వార్నింగ్ ఇచ్చారు. బీజేవైఎం కార్యకర్తలు తలుచుకుంటే యూత్ కాంగ్రెస్ నేతలు బయట తిరగలేరని మందలించారు. ఈ ఘటనపై కాంగ్రెస్ నాయకత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే కాంగ్రెస్ కార్యాలయాలను బీజేపీ శ్రేణులు దిగ్బంధిస్తారని హెచ్చరించారు. జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

# చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీ ఆత్మహత్య

**హైదరాబాద్, ఆగస్టు 31:** నగరంలోని చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీ ఆత్మహత్య కలకలం రేపుతోంది. కంది సాగర్(31) అనే రిమాండ్ ఖైదీ.. జైలు వాష్‌రూమ్‌లో ఉరి వేసుకుని బలవన్మరణానికి యత్నించాడు. వెంటనే గుర్తించిన జైలు సిబ్బంది హుటాహుటిన సాగర్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అయితే మార్గమధ్యంలోనే ఖైదీ మృతి చెందాడు. రోడ్డు ప్రమాదం కేసులో రిమాండ్‌లో ఉన్న సాగర్‌ను ఇటీవల నిజామాబాద్ జైలు నుంచి చంచల్‌గూడ జైలుకు బదిలీ చేశారు. ఈ ఘటనపై జైలు అధికారులు దర్యాప్తు చేపట్టారు. సాగర్ ఆత్మహత్యకు గల కారణాలు, ఘటనకు దారితీసిన పరిస్థితులపై అధికారులు ఆరా తీస్తున్నారు.

# రేవంత్ క్యాబినెట్‌లో మంత్రులకు స్వేచ్ఛ లేదా?



హైదరాబాద్ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశి వరావు కీలక వ్యా ఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్‌లో మం త్రులకు పూర్తిస్థాయి స్వేచ్ఛ లేదని అన్నా రు. మంత్రులు తమ శాఖలపై పూర్తి అధికారం, హక్కులతో పనిచేసే అవకాశం కల్పించాలని సూచించారు. వారికి తగిన స్వేచ్ఛ ఇవ్వకపోతే రానున్న రోజుల్లో కొత్త సమస్యలు తెరపైకి వచ్చి ప్రభుత్వం ఇబ్బందుల్లో పడే అవకాశం ఉందని హెచ్చరించారు. మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డిపై కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలను కూనం నేని తప్పుబట్టారు. రాజకీ యా ల్లో విధానాలపై విమర్శలు చేయడం సహజమే నని అన్నారు. అయితే ముఖ్యమంత్రిపై వ్యక్తిగత విమర్శలు చేయ డం సరికాదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో భూస మస్యల పైనా కూనంనేని ఆందో ళన వ్యక్తం చేశారు. సుమారు కోటి ఎకరాల భూములను నిషేధిత జాబితాలో పెట్టడంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని అన్నారు. ఈ సమస్యపై ప్రభుత్వం అలసత్వంతో వ్యవహరిస్తోందని విమర్శిం చారు. పైనా కూనంనేని ఆందో సమస్య తీవ్రతను గుర్తించి వెంటనే పరిష్కారం చూపడంలో ప్రభుత్వం విఫలమవుతోందని ఆరోపించారు. నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..